# దిగజారిపోయిన రచయిత

## రచన: 'సుధ'

రచయిత దిగజారిపోయాడు!

తనపేరు పైకివచ్చే అవకాశానికి ఎవరో అడ్డు తగులుతున్నారని అనుమానించాడు. ఎలాగైనా తనకున్న అవకాశం సద్వినియోగ పరచుకోవాలనే నిశ్చయించుకున్నాడు.

పూర్తయిన కథ మరొకసారి శ్రద్ధగా చదివేడు చదువుతున్నంతసేపూ అందులో లీనమైపోయాననే అనుకున్నాను. ఆరచన చాలా బాగావచ్చిందని సంతోషించాడు. పత్రికలవాళ్లు కళ్ళకద్దుకుని వేసుకుంటారు అయితే ఎంతమంది చదువుతున్నారో? అందులో ఎంతమంది శ్రద్ధచూపి, అర్థంచేసుకుని మెచ్చుకనే వారున్నారో? ఇదివరకటినుంచీ తన రచనలు ప్రకటింపబడుతూన్నా తనపేరు ఎంతమంది పాఠకులకు తెలుసో? ఈ బాగున్న రచనతోనైనా తనపేరు పత్రికలోకంలో మారుమ్రోగాలి. తను గొప్ప కథకుడనిపించుకోవాలి. తన రచనలకోసం ప్రజలు స్వాతివానకు ఆల్చిప్పలలాగా నోరుతెరుచుకు కూర్చున్నట్లు పత్రికలవారు తెలుసుకోవాలి. వాళ్లు తన్ను బతిమాలుకుని తన రచనలకోసం వేపుకుతినాలి తన రచనలకు పారితోషికంగురించి ఇక తను ఇవ్వని పత్రికలకు అనవసరంగా పోస్టేజి ఖర్చుచేయనవసరంలేకుండా, పారితోషికం తనంతటతనే తనను వెదుక్కుంటూ ముందుగనే తనదగ్గరకు రావాలి-

రచన పోష్టులోపడ్డ మరుక్షణంనుంచీ పత్రిక వెలువడే వారంకోసం ఆరోజు పోష్టువచ్చేక్షణం కోసం నియమితకాలం దాటిపోయినా రాని ప్రేయసికోసం ప్రియుడుపడే ఆవేదన పడుతున్నాడు ఈ లోపులో ఎన్నో ఊహలు—పై శ్చయాన్ని సఫలీకృతం చేసుకునేందుకు ఎలాగూ తన కథతో పత్రిక వచ్చేస్తుంది పాఠకుల దగ్గర నుంచి ఆకథను గురించిన ఒక విధమైన అలజడి రావాలి తను పైన ఊహించుకున్న ఊహలన్నీ నిజంకావాలి. దీనికి తనేముందు ఇనీషియేటివ్ తీసుకోవాలనుకున్నాడు. పత్రిక వెలువడిన రోజునే ఏదో వూరూ, ఎవరో అప్రిసియేషన్ను రాసి పంపడం అవసరమని అక్కడనుంచి రోజూ ఒకటి రెండుత్తరాలు ఖర్చు భరించయినాసరే అన్ని వూళ్ళనుంచీ తన రచనను గురించి ఈ కథను గురించీ పత్రికవారికి ఊపిరాడకుండా చేస్తే ఇవన్నీ వారు తరువాత సంచికలో ప్రచురిస్తే ఇదేమిటోనని ప్రతిచర్యా చూడ్డం జరుగుతుందనీ—ఇంత మందిలా వ్రాస్తున్నారు గనుక ఇంకలో ఏదో పత్రికలవారు శ్రద్ధాసక్తులు చూపుతారనీ—దీని మూలంగా పత్రికలవారు, ప్రజలకు ప్రత్యేక రచయితనిదున్న ఆదరాభిమానాలు వగైరా గుర్తించుకుని తన రచనలు పంపమని కోరడము జరుగుతుందనీ—తనకు పారితోషికం పంపడములో వారు అప్పుడు ఏ విధమైన అశ్రద్ధా చూపడముగాని, అనవసరమని తలంచడంగాని జరగదనీ—ఊహాలలో మేడలు కట్టుకుపోతున్నాడు అయితే ఈ ఉత్తరాలన్నీ తనచేతితో రాసి ఇక్కడే పోస్టుచేస్తే తను ఆడబోయే నాటకం ఎవరూ చూడరన్న విషయం మర్చిపోలేదు. ఏ బడిపిల్లలనో పట్టుకుని రకరకాల దస్తూరీలతో తను తయారు

చేయించగలడు. పోతే, పోస్టు ముద్దరవిషయం తను రైలు స్టేషనులో గాని తనే స్వయంగా (మెయిల్) బండిలోగానివేస్తే తెలియకుండా పోతుందనీ, తన వుత్తరంలో రాసినవూరే నిజమవుతుందనీ నిశ్చయించుకున్నాడు.

ఆవారం వచ్చింది, ఆపత్రికా వచ్చింది. కాని తనకథమాత్రం అందులో కనబడలేదు. ఎక్కడైనా దాక్కొని వుండేమోనని పేజీలన్నీ పట్టిపట్టి రెండుసార్లు వెదికాడు; అయినాలేదు. మొదటలో కొంచం నిరుత్సాహపడినా తను ఈమధ్యనే పంపడంవల్ల ఇందులో వేయడానికి టైము చాలివుండదని అనుకోగలిగి తృప్తిపడ్డాడు.

పైవారంకోసం రెట్టింపు ఆత్రుతతో ఎదురు చూస్తున్నాడు ఊహలమేడలు కూడ ఆకాశాన్నంటుకునేలా పెరుగుతున్నాయి. ఈలోపులో కొన్ని నమూనాఉత్తరాలు తయారుచేయడం మొదలెట్టాడు ఆలస్యంలేకుండా పత్రిక వచ్చినవెంటనే పోస్టు కార్డులమీద రాయించడానికి తనదగ్గిరడబ్బులున్నప్పుడల్లా కార్డుకొని నిల్వ చేస్తున్నాడు తీరా తనకవసరమయ్యే సరికి ఇంటామో- వుండవోనని —

ఆవారం వచ్చింది. అయినా తనకథ రాలేదు. పత్రికవాళ్ళమీద కొంచం కోపంకూడావచ్చింది రచయితకు ఎటువంటి వాటికి ప్రాధాన్యంఇచ్చి ముందుగా ప్రకటించాలోకూడా వారికి తెలియదనుకొన్నాడు. తన ఆత్రుతను ఆలోచనలనూ వాళ్లు అర్థం చేసుకోలేరన్నారు. ఏమయినా తనకథ ఆసంచికలో రాలేదు ఇంతక్ను చాలాముందుగా పంపినరచనలేవో వాళ్ళు సెలెక్ట్ చేసేసుకునుంటారు ఈసారి వచ్చేసంచికలో ఎవరికోసం వచ్చి తీరుతుంది? అని ప్రశ్నించుకుని సమర్థించుకున్నాడు. రచయిత తనపనిలో కొరత ఉండకూడదని మరుసటిసంచిక వచ్చేలోగా వీలైనంతవరకూ తన నమూనాల ప్రకారం వుత్తరాలు పోస్టు కార్డులమీద రాయించడం మొదలు పెట్టేశాడు. తను క్రిత వారం రాసిన నమూనాలుకొన్ని అంతబాగున్నట్టులేవు అందుచేత మరికొన్ని నూతన ఫక్కీలో తయారు చేస్తున్నాడు అన్నీ స్టీరియోటైప్డ్ గా వుండకూడదన్న విషయం ఏమాత్రం మరువలేదు. పైగా అన్నీ పొగుడుతూనే వుండటం అంతమంచిది కాదని అప్రీషియేషనును డిగ్రీలలో కొలిచి వేస్తున్నాడు కొన్ని కొంచెం వ్యతిరేక దృక్పథం సూచిస్తున్నట్టూ రాశాడు అయితే అందులో కూడా "మొత్తానికి ఈ రచయితకు మంచిభావివుందనో ఈయన్ని రాబోయే రచనలు బాగుండవచ్చుననో ఏమైనా బాగుందనే చెప్పవచ్చునో ముగింపు వాక్యాల వాడకం విడిచి పెట్టలేదు.

ఈ మూడువారాలనుంచీ రచయిత ఈ లేఖా రచన తప్పితే మరోంచనకు ప్రయత్నించ లేదు ఇదిమాత్రం రచనకాదా? అని ప్రశ్నించుకున్నాడు. ఎందుకుకాదు? ఔను ఇవీ పత్రికలో పడేవేగా? వెనుక ప్రేమలేఖలు రాసినవారెందరు లేరు? వాటికి సారస్వతంలో స్థానం వుండగనుక వీటికే వుండి తీరింది" నిశ్చయించుకున్నాడు పుస్తకంవేస్తే యాభై పేజీలవరకూ సరిపడేటన్ని లేఖలుతయారు చేశాడు ఇక తన పత్రికకోసం ఎదురుకథలో చూస్తున్నాడు. ఆమరుక్షణం నుంచీ-ఇక పత్రిక వాళ్ళకు ఊపిరాడనీయకుండా ఈ లేఖలు విడుదల చేస్తాడు.

ఆవారం వచ్చింది, పత్రికావచ్చింది-కథలేదు-ఉగ్రుడై పోతున్నాడు. పోష్టు వచ్చింది అందులో తన రచన వచ్చేసింది. ఒక్కసారిగా ఊహల మేడలు నేలకూలాయి చూసీ చూడ్డంతోనే వున్నపళంగా కళ్లుతేలవేసి నిలుచుండి పోయాడు. పాపం!

రచయిత-దిగజారిపోయె ...